నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | డిసెంబర్ 31, 2023 | www.navatelangana.com

తెలంగాణ ఉద్యమకారులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

- కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు విజ్ఞప్తి.

నవ తెలంగాణ- మహబూగర్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అర్హుడైన ప్రతి ఉద్యమకారుడుకి ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ప్రకటించిన ఇంటి స్థలాలను ఇవ్వాలని జేఏసీ చైర్మన్ సదానందం గౌడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ ఉన్న ఉద్యమ కారులు యధావిధిగా దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఎఫ్ఐఆర్ లేని ఆనాటి చురుకైన ఉద్యమ కారులు కూడా తమ తమ దరఖాస్తులను అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులని ఆదుకోవడానికి 250 గజాల స్థలాన్ని ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కల్వకుర్తి నియోజకవర్గం లో కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు ,తలకొండపల్లి, చారగొండ మండలాల్లో తెలంగాణ ఉద్యమం జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతంగా కొనసాగింది వాస్తవం. దక్షిణ తెలంగాణలోనే 175 రోజులు నిరాహార దీక్షలు సాగించిన ప్రాంతం మన కల్వకుర్తి. గౌరవ ఎమ్మెల్యే గారు కశిరెడ్డి నారాయణరెడ్డి గారు చొరవ తీసుకొని ఖచ్చితంగా వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సదానందం గౌడు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రినీ కలిసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

- తెలంగాణా రాష్ట్ర పంచాయితీ రాజ్

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసిన వైనం





నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను సైతం కలిశారు. రాఘవేందర్ రెడ్డి వెంట డిసిసి ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఉన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డి పెల్లికి చెందిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం అభినందనీయమన్నారు. వలసలకు వెనకబాటుకు నిరక్షరాశులకు నిలయమైన ఈ ప్రాంతాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్కను కోరారు.కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత అభివృద్ధికి ఎప్పుడు ముందుండి తోడ్పాటును అందిస్తామని మంత్రి సీతక్క ఈ సందర్భంగా తెలియజేశారు.

అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజల్లో అవగాహన కొరకు క్యాలెండర్ లో 6 పథకాలు మహాలక్ష్మి, రైతు భరోసా. గ్రహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు . యువ వికాసం చేయత లాంటి పథకాలను పొందుపరిచినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యే ను టోపీ , శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఉర్దూ మీడియం పాఠశాలకు ప్రభుత్వ భవనాలు నిర్మించాలని, ముస్లిం యువతకు 100 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ముస్లిం శ్మశాన వాటిక లకు ప్రభుత్వ భూములను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా, కార్యదర్శి ముహమ్మద్ యాకూబ్‌షేక్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ జిల్లా చైర్మన్ గా ఎస్. తిరుపతి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

బాలానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.తిరుపతి జిల్లా ఓబీసీ చేర్మన్ గా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసుధన్ రెడ్డి తిరుపతికి నియామక పత్రాలు అందజేశారు. తిరుపతిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి జిల్లాలో ఓబీసీ విభాగాన్ని మరింత పటిష్టం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి ఓబీసీ విభాగాన్ని బలోపేతం చేస్తానని అన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన వడ్ల కిష్టమ్మ (80)అనారోగ్యంతో మరణించారు. మృతికి చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లేపల్లి గ్రామ సర్పంచ్ బాలమణి చిన్నశ్రీశైలం, ఎంపీటీసీ రఘునందన్, పలుగుతాండ సర్పంచ్ కవితరాంగోపాల్, బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీను, ప్రతాప్, బండ శ్రీను, మాధవచారి, కుమ్మరి బుచ్చయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, శివ, మున్నా తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామనికి చెందిన జవ్వాజి మహేష్ గౌడ్(45) అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముస్తాఫా, శ్రీనివాస్ గౌడ్, రమేష్, శేఖర్, నారాయణ, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

రాజాపూర్ : మండలంలోని పల్లుగుట్ట గ్రామపంచాయతీలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన దశరత్(40) అనారోగ్యంతో మరణించారు.మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం దశరత్(40) అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఘునందన్, సర్పంచ్ కవిత రాంగోపాల్, ఉప సర్పంచ్ శంకర్ నాయక్, మున్న, రాజు, అరుణ్, శంకర్, హతిరాం నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ప్రజాపాలన



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామంలో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి మండల శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ పాల్గొని ప్రజలకు ప్రజా పాలన గురించి దరఖాస్తులు ఎలా నింపాలి అని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను వృధా చేయకుండా నెమ్మదిగా టిక్ మార్క్ గుర్తులు రాయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రజలు తప్పులు లేకుండా ఒకటికి రెండు సార్లు ఆలోచించి ఫారం నింపాల్సిందిగా ఆయన సూచించారు. మండల అభివృద్ధి అధికారి వి కృష్ణారావు. వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి. ఏపిఎం నాగరాజు. గ్రామ ఆయా గ్రామానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

పదునైన గీత... చేతిరాత

- భవిష్యత్తులో మలుపు తిప్పేది ఆ గీత
- డిజిటల్ వచ్చినా తగ్గని ఆదరణ
- చేతి రాత పై దృష్టి సారించిన మేఘన ఫౌండేషన్
- ఒక రోజులోనే రాతలో మార్పు ఉంటుంది
- కరుణాకర్ మేఘన ఫౌండేషన్ ఫౌండర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పూర్వీకులు వారు రాసిన కాగితాలు ఒప్పందపు డాక్యుమెంట్లు మనము చూస్తే మతిపోతుంది. అందరికీ అక్షరాలు పున్నమినాటి చంద్రుని తల పిస్తాయి. కాలక్రమేనా లిపి రాతకు ప్రాధాన్యత తగ్గినప్పటికీ డాక్యుమెంటు చేసేవారు ఇప్పటికి చక్కని రాతను ఉపయోగి స్తున్నారు. సరిగ్గా అట్లాంటి ప్రయోగమే మేఘన ఫౌండేషన్ ఫౌండర్ కరుణాకర్ చేపట్టారు. మంచి చేతిరాత ఎలా రాయవచ్చో ఆయన శిక్షణ ద్వారా తెలియజేస్తున్నారు. మేఘనా ఫౌం డేషన్ను ఈ సంవత్సరం సెప్టెంబర్ లో ప్రారంభించారు. దీపిక చైర్మన్గా శిక్షకులుగా ప్రభాకర్ దత్త ఉన్నారు. చేతిరాత బాగుంటే తలరాత బాగుం టుందన్న మాటకు ఇన్స్పైర్ అయ్యి ఆయన చేతిరాత ప్రయోగాన్ని ప్రారంభించారు. కల్వకుర్తి ప్రాంతంలో పోల్కంపల్లి కొత్ర వెల్దండ వంగూరు ఊరుకొండ పేట పాఠశాలలో చక్కని చేతి రాతను మేఘన ఫౌండేషన్ వారు శిక్షణ ద్వారా తెలియజేస్తున్నారు. ప్రధానంగా చేతిరాతను అప్పర్ జోన్ లెటర్స్ మిడిల్ జోన్ లెటర్స్ లోయర్ జోన్ లెటర్స్ ద్వారా విద్యార్థికి శిక్షన ఇస్తారు. ఒక సెంటెన్స్ చూడ చక్కగా అందంగా ఉంటే మనిషి దృష్టి పడుతుంది. చదవకూడదు అనుకున్న అక్షరాలను సైతం చూసి చదువుతారు. శిక్షణ పొందితే రాత మెరుగవుతుంది. శిక్షణ పొందడం ద్వారా రాత నీట్ గా ఉండడమే కాక పరీక్షల్లో సైతం మెరుగైన ఫలితాలు వస్తాయి. విద్యార్థులు ఒకే తరగతి గదిలో వెనకబెంచి వారిని సైతం రాత రాయడంలో ఘనత మేఘన ఫౌండేషన్ వారిది. అందుకే చక్కటి రాత నేర్చుకోవడం ద్వారా సమాజ సేవకులుగా మారాలని వారు పిలుపునిస్తున్నారు.

> మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నాము. రాతి యుగము నుండి రాకెట్ యగం దాకా పయనించా ము. చందమామపైనే కాలు మోపాం. కరోనా లాంటి మహమ్మారిని మట్టి కరిపించాం. తోలుబొమ్మల నుండి త్రీడీ సినిమాల దాకా చూస్తున్నాం. చేతిరాత బ్యానర్లు మొదలుకొని డిజిటల్ బ్యానర్లు వచ్చాయి. అయినా చేతి రాతకు ప్రాధాన్యత తగ్గలేదు. కంప్యూటర్ ద్వారా రిజిస్ట్రేషన్లు చేసినప్పటికీ డాక్యుమెంట్ రాతలు తగ్గలేదు. చేతిరాత ఎంత చక్కగా ఉంటే దృష్టి మరలకుండా చదివే అవకాశం ఉంది. చక్కటి రాత ద్వారానే మానసిక శాస్త్రాన్నిపసిగట్టే పరిస్థితులు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అందుకే మేఘన ఫౌండర్స్ కరుణాకర్ ఒకరోజులో చక్కని రాత ఎలా రాయాలో నేర్పే శిక్షణ ఇవ్వడం స్వాగతించే విషయం.



మాకు దేవదానం టీచర్ ఆదర్శం





మాకు దేవదానం టీచర్ ఆదర్శం ఆయన చేతిరాత చందమామను పోలి ఉంటుంది. చదువుతోపాటు ఆయన సాంస్కృతిక. కార్యక్రమాలు సైతం చేపడతారు. కోలాటం పాటలు నృ త్యాలు సైతం నేర్పేవారు. ఆయన స్ఫూర్తితోనే మేము ఇంతటి వారిగా ఎదిగాము.. చేతిరాతను మేఘనా ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం.

కరుణాకర్ ,మేఘన ఫౌండేషన్ ఫౌండర్

ప్రజా సంక్షేమం పథకాలు ప్రతి ఇంటికి చేర్చాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజా సంక్షేమం పథకాలు ప్రతి ఇంటికి చేర్చాలని, అదే ప్రజా పాలన లక్ష్యం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 29 వ వార్డు లో జరిగిన ప్రజా పాలన అభయ హస్తం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందిం చాలనే ఉద్దేశంతో ప్రజల దగ్గరకు వచ్చి వారి వివరాలు తీసుకోవడం జరుగుతుంది అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజలు వారి వివరాలు చాలా ఉత్సాహంగా అందిస్తున్నారు, స్వచ్ఛందంగా వచ్చి అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తూ, ఈ ప్రజా పాలన ను విజయవంతం చేస్తున్నారు అని ఆయన చెప్పారు. తక్కువ సమయం అధికారులకు ఉన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు అని ఆయన ప్రజల తరుపున, ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఆర్డీవో అనిల్ కుమార్ , 29 వార్డు కౌన్సిలర్ మోయిన్ అలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల పరిధిలోని సల్లోనిపల్లి తండా గ్రామాలలో శనివారం ప్రజాపాలనకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ బాలరాజ్ తాసిల్దార్ కిష్టయ్య నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ఖలీద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ గ్యారంటీల ప్రజాపాలన కు అన్ని గ్రామాల్లో భారీగా లబ్ధిదారులు చేరుకొని దరఖాస్తులను అందిస్తున్నారు గృహ జ్యోతి అభయహస్తం మహాలక్ష్మి పథకం రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు గృహ జ్యోతి చేయూత పథకానికి లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలను అంది స్తున్నారు ప్రతి గ్రామంలో 10 నుండి 12 గ్రూపు లుగా అధికారులను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఈ పథకంపై అవగాహన కల్పిస్తూ అధికారులు స్వయంగా దరఖాస్తు ఫారాలు నింపి ఇస్తున్నారు లబ్ధిదారులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా తహసిల్దార్ కి స్తే నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ఖలీద్ పర్యవేక్షిస్తున్నారు అలాగే గుడిమల్కాపూర్ రామ్ నాయక్ తండ గ్రామాలలో వెంకట్ రెడ్డి ప్రజా పాలన దరఖాస్తులను పర్యవేక్షిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆ రైలు సాదిక్ ప్రవీణ్ కుమార్ రామేశ్వరరావు రామకృష్ణ ఏఈ సుదర్శన్ ఏపిఎం రమేష్ ఏఈఓ తో పాటు ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ ప్రగతి రవికుమార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



మహిళా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం సిద్ధం

మహిళ సంక్షేమం కోసం నిరంతరం పనిచేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ అర్బన్ మండలం లోని 165 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి 43 , షాదీముబారక్ 122 చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందించి ఆయన ప్రసంగించారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ వలన బీద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని, ఆర్థికంగా పేద కుటుంబానికి ఆసరాగా ఉంటుంది అని, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ పథకం తో ప్రజలకు మేలు జరుగుతుంది అని ఆయన చెప్పారు. ఆడ బిడ్డ అంటేనే ఇంటికి మహలక్ష్మి అని, వారిని కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిన బాధ్యత మనపైన ఉంటుంది అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీ అనిల్ కుమార్ గారు, చిన్నదర్పల్లి కౌన్సిలర్ లతాశ్రీ లక్ష్మణ్ నాయక్, సిరాజ్ ఖాద్రీ, సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సిజె బెనహర్, లక్ష్మణ్ యాదవ్, తులసి రాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వర్క్ కాంట్రాక్ట్ విధానానికి స్వస్తి పలకాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కార్మికులకు వేతన చెల్లింపుల ఏజెన్సీ పాలసీతో కార్మికులకు తీవ్రమైన ఆర్థిక అన్యాయంతో పాటు, ఉద్యోగ క్రమబద్ధీకరణకు అనేక ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని కనుక రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వర్క్ కాంట్రాక్టు విధానానికి స్వస్తి పలికే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ కోరారు. శనివారం మహబూబ్నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులతో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో కనీస వేతన చట్ట సవరణకు నోచుకోలేదని దీనితో అసంఘటితరంగా కార్మికులు శ్రమ దోపిడీకి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా 2022లో 21 నుండి 25 వరకు వేతన సవరణ జీవోలు విడుదల చేసిన అప్పటి ప్రభుత్వమే దొడ్డి దారిన కొంతమంది ప్రవేట్ కంపెనీల యాజమాన్యాలతో, అధికార పార్టీ తాబేదారులతో దరఖాస్తులు పెట్టించి అమలు చేయకుండా కేసుల పేరుతో కాలయాపన చేసిందని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో వర్క్ కాంట్రాక్టు పద్ధతి కొనసాగించడం విడ్డూరమని ఈ పాలసీతో ఎలాంటి అర్హత లేని ఏజెన్సీలు టెండర్లు దక్కించుకొని కార్మికుల పొట్టలు కొడుతూ ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తున్నాయని అన్నారు. వర్క్ కాంట్రాక్టు పాలసీపై విచారణ జరిపి నేరుగా వేతనాలను ప్రభుత్వం అందించే విధంగా నూతన పాలసీని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతలు, జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ కార్మికులు మొగులయ్య,బాలకోటి, దేవానంద్,బుచ్చన్న, రంగన్న,యాదయ్య, అంజి,నైసన్, రామకృష్ణ, లోకేష్, శ్రీను,యుగంధర్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్,శ్రీనివాస్, యాదగిరి,సత్తార్, రామస్వామి,కొండయ్య,నరేష్, గంగాధర్, సత్యమ్మ,దేవి,సువర్ణ, వెంకటమ్మ,నాగలక్ష్మి,చంద్రకళ,పద్మ,లక్ష్మి, ఇందిరా,కవిత,వరలక్ష్మి, చిట్టెమ్మ, జంగమ్మ జమున, లక్ష్మి, కలమ్మ, సవిత,కవిత,అనిత పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి కేసు నమోదు

నవతెలంగాణ-గండీడ్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం దామరగిద్ద మండలం విఠలాపురం గ్రామానికి గూడెపు రాములు(64)ఈనెల 24న గండీడ్ మండలం కొండాపూర్ గ్రామానికి తన అక్కను చూడడానికి వచ్చి తిరిగి తన ద్విచక్ర వాహనంపై వెళ్ళుచుండగా కప్లాపూర్ గేటు దగ్గర అజాగ్రత్త వలన అదుపు తప్పి కింద పడడంతో తలకి శరీర భాగాలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అక్కడినుండి గాంధీ హాస్పిటల్ కి తరలించగా శు క్రవారం రాత్రి 8,57 నిమిషాలకు మృతి చెందారు. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-గండీడ్

మహిళతోఅసభ్యంగా ప్రవర్తించి,ఆమె భర్తపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసిన ఘటన శనివారం మండలంలోని పంచాంగల్ తాండలోచోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం లావుడ్య సరోజ ఈనెల 24న ఉదయం 10 గంటలకు తండాలోని తనఇంటిదగ్గర ఉండగా పోలేపల్లి తండాకు చెందిన వెంకట్,కామ్య,ఇంకొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి తన భర్త గురించి అడిగి,ఆమెతో అసభ్యంగా ప్రవర్తించారని,అనంతరం సల్కర్ పెట్ గేటు దగ్గర తన భర్త అయినా పెంట్యా నాయక్ పై దాడి చేసి కొట్టారని, బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సురేష్ తెలిపారు.

మీ సేవలు అభినందనీయం

- జడ్పీటీసీ సభ్యులు మాచారం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-గండీడ్/మహమ్మదాబాద్

ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ తప్పదని జడ్పీటీసీ సభ్యులు మాచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం నంచర్ల గేట్ పల్లవి ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి గండీడ్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రూపేందర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యోగ జీవితాన్ని సంతోషంగా పూర్తి చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం ఎంతో అదృష్టం అన్నారు.విధులలో అలసత్వం వహించకుండా మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పదవీ విరమణ అనంతరం మంచి ఆయు రారో గ్యాలతో కుటుంబ సభ్యులతో సంతో షంగా ఉండాలని అన్నారు. అనంతరం వారిని శాలువా, పూలమాలతో ఎంపీపీ మాధవి రాజకుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఉమ్మడి గండీడ్ మండలం పంచాయ తీకార్యదర్శులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, ఎమ్మార్వో నాగలక్ష్మి, యేసయ్య,ఎంపీఓ శంకర్ నాయక్, కార్యాలయ సిబ్బంది, సర్పంచులు, గోపాల్, జితేందర్ రెడ్డి, పుల్లారెడ్డి,లలితా చెన్నారెడ్డి, పంచా యతీ కార్యదర్శులు సంజీవరెడ్డి, రమేష్, ఖలీమ్ హంసా, హాజీ,రాఘవేందర్ రెడ్డి,రఘు, మంజుల,అలవేలు, సుభద్ర తదితరులుపాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే ప్రజా పాలనకు శ్రీకారం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని రంగారెడ్డి పల్లి,కప్లాపూర్ గ్రామాల్లో మూడవరోజు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం చేయూతను ఇస్తుం దన్నారు.ప్రతి ఒక్కరూ6 గ్యారంటీ పథ కాలకు దరఖాస్తులు చేసు కోవాలని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.జనవరి 6 వరకు అభయ హస్తం గ్యారెంటీల అమలకు ఆయా గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి,అరుణ జ్యోతి, ఎమ్మార్వో నాగలక్ష్మి, మాజీఎంపీటీసీ ఆశన్న, టిఆర్ఆర్ యువసేన అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ఆర్ఐ రఘు, పంచాయతీ కార్యదర్శి శోభారాణి,ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, అంగన్వాడి టీచర్ మంజుల, ఆశా వర్కర్ నిర్మల,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ- వనపర్తి రూరల్

బిజెపి పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందని, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ టి సాగర్ అన్నారు. వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో యాదవ సంఘం భవన్ లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు,ఏ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారం రావడం కోసం విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని చెప్పి వాగ్దానం చేసిందన్నారు. కానీ నేటి వరకు ఒక్క రూపాయి కూడా తీసుకురాకపోవడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన అన్నారు. ప్రజలను మభ్యపెడుతూ అధికారంలోకి వస్తే రెండు కోట్లు ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిమోసం చేసిందన్నారు. న్యాయవ్యవస్థలో,రాజకీయాలు చొరబడే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.ఇది నిరంకుశత్వాన్ని దారితీస్తుందన్నారు. ప్రజల నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోలు, డీజీలు ఇతర సరుకులు రోజురోజుకి పెరుగుతున్నాయన్నారు. ఈ దేశ సంపద కొందరి పెట్టుబడుదారులు అంబానీ, ఆదాని కేంద్రకృత కావడం జరిగిందన్నారు. దీనివల్ల దిగజారిన ప్రజాస్వామ్యం, నిరంకుశత్వానికి దారితీస్తుందన్నారు. మరోవైపు దేశంలో మతాల మధ్య చిచ్చులు పెట్టి మత ఉన్మాదాన్ని రగిలించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇకనైనా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలన్నారు. లౌకిక పార్టీలను బలపరచాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, సీపీఐ(ఎం) నాయకులు లక్ష్మి, బాల్ రెడ్డి,మేకల ఆంజనేయులు, జి ఎస్ గోపి, ఎం రాజు,రమేష్, వెంకటేష్, ఎం కృష్ణయ్య,మహబూబ్ పాషా,వేణుగోపాల్,బాల్య నాయక్,డి కురుమయ్య,నిక్సన్,రాజేందర్ గౌడ్,వెంకట్ రాములు, నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు వినోదం.. విషాదం కారాదు.

నవతెలంగాణ- ఆత్మకూరు

నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కానీ వినోదం విషాదంగా మార కూడదని ఆత్మకూరు ఎస్ఐ నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విధి విధానాలను, నియమాలను పాటించాలని, మద్యం సేవించి అతిగా వాహనాలు నడపడం బైకులపై త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. అదేవిధంగా రాత్రి 12 గంటల తర్వాత డీజేలు పెట్టుకునీ డాన్స్ చేయడం వంటి చేసినట్లయితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12 గంటల తర్వాత వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను తొలగించాలి

- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల వెల్లడి



నవతెలంగాణ - మదనాపురం

ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను తొలగించాలని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ 314,315 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి వట్ల కన్నేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వెల్లడిస్తున్నారు.గ్రామ అధికారులతో పాటు పెద్దలు ఎన్ని సార్లు చెప్పినా వినడం లేదంటున్నారు. ఉన్నత అదికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమి అక్రమార్కులకు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతున్నారు.

బాధితురాలును పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -పెద్దమందడి

గాంధీభవన్లో పిసిసి ఇన్సూరెన్స్ విభాగం నందు పనిచేసే వర్మ తల్లి పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన బుచ్చమ్మ ప్రమాదవశాత్తు జారి పడడంతో కాలు విరిగిన విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి శనివారం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. ఇప్పటికే శాస్త్ర చికిత్స చేయించి మోకాలి పై భాగంలో రాడ్డు వేయించమని బాధితురాలి కుమారుడు వర్మ ఎమ్మెల్యే గారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మగారి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని మెరుగైన చికిత్సకై సహాయం అవసరమైతే తెలియజేయాలని ఆయన సూచించారు. ఏమ్మెల్యే వెంట వెల్టూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఎతదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలో 1137 కేసులు పరిష్కారం



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం జూనియర్ సివిల్ కోర్టు నందు జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 1137 కేసులు పరిష్కరించబడ్డాయి. వీటిలో 62 కేసులు రాజీ పడడం ద్వారా ,71 కేసులు క్యాలెండర్ కేసులు, మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు మాస్ మొదలగు వాటి ద్వారా 1004, కేసులు మొత్తం 1137 కేసులు పరిష్కరింపబడ్డాయి.బ్యాంక్ పి.ఎల్ సి, ద్వారా 1,55,000 రూపాయలు పరిష్కరించబడ్డాయి, ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష, న్యాయవాదులు తిప్పారెడ్డి, జీకే రాములు, ముక్తేశ్వర్ ,పోలీసు సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది ,వివిధ బ్యాంకుల సిబ్బంది ,కోర్టు సిబ్బంది, కేసుల కక్షి దారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలో ఉల్లాసాన్ని కలిగిస్తాయి.ఎస్సై

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత పట్టణంలో జిల్లా బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో దేశాయ్ ప్రకాశ్ రెడ్డి సేవా సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ప్రకాష్ రెడ్డి గారి జన్మదిన వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అమర చింత ఎస్సై జగన్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు దీక్ష పట్టుదలతో మంచిగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు .ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలం పాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, సిఆర్పి స్వామి, ఉపాధ్యాయురాలు శారద, సుశీల,వైడూర్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ పెబ్బేరు

క్రీడలతో మానసిక ఉల్లాసం పొందవచ్చని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. శనివారం పురపాలక పరిధిలోని కిష్టారెడ్డి పేట లో గల మాంటిస్సోరి ప్లే-వే స్కూల్లో మండల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్-పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. క్రీడలతో విద్యార్థులు మనసికంగానూ,శారీరకంగాను దృఢంగా తయారవుతారని ఆటలు ఆడే సమయంలో క్రీడాకారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇ కార్యక్రమంలో కిష్టారెడ్డి పేట మాజీ సర్పంచ్ రామన్ గౌడ్,రాముడు, పాఠశాల యాజమాన్యం మండల స్థాయి కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.



నియంత పాలన అంతమైంది

- ఎమ్మెల్యే మేఘరెడ్డి
- నిజమైన లబ్ధిదారుల ఎంపిక కొరకే ప్రజా పాలన
- అయ్యావారి పల్లి,యాపర్ల గ్రామల్లో పర్యటన
- ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ పెబ్బేరు

తెలంగాణలో నియంత పాలన అంతమై ప్రజాపాలన వచ్చిందని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనా కార్యక్రమం లో భాగంగా శనివారం పెబ్బేరు మండల పరిధిలోని అయ్యావారి పల్లి, యాపర్ల గ్రామల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సౌలభ్యం కొరకు 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రతి నిరుపేద కుటుంబానికి లబ్ది చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు నన్ను నమ్మి భారీ మెజార్టీ ఇచ్చారని మీ నమ్మకాలను వమ్ము చేయకుండా నిజాయితీగా పనిచేస్తానని మీకందరికీ ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తామన్నారు. గత పాలకులు అంతా అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. టిఆర్ఎస్ పాలనంత నియంతల కొనసాగిందని ప్రస్తుతం ప్రజలు మెచ్చిన ప్రజా పాలన తెలంగాణలో కొనసాగుతుందని ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు స్వాతి ప్రభాకర్, చంద్రకళవిక్రమ్, పి రవీందర్ నాయుడు, రవికుమార్, ఈ ఈ మెగా రెడ్డి తాసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ రమేష్ నాయుడు, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువనాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యాపర్ల రామ్ రెడ్డి,సత్యాన్నారాయణ,అయ్యవారిపల్లి వేణు,లక్ష్మణ్, రామ్ చంద్ర రెడ్డి, రమణ, హరి రాజు, షాబుద్దీన్, యుగేందర్ రెడ్డి,రాజు,భరత్ రెడ్డి, సునీల్ కుమార్, రాజు బీరం రాజశేఖర్ రెడ్డి,శేషన్న నాయుడు,కురుమూర్తి, ముఖుందం,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకురు : ఆత్మకూరు ,అమరచింత పట్టణ మరియు మండల పరిధిలోని గ్రామాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థల) సంచిత్ గంగ్వార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిస్ట పురం ప్రజాపాలన కేంద్రం, ఆత్మకూరు పట్టణంలోని పలు కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా మండల పరిధిలోని కతే పల్లి గ్రామంలో ప్రజా పాలన కొనసాగింది, ఇట్టి కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజు, మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పాల్గొన్నారు .ఆత్మకూరు పట్టణంలోని ఐదవ వార్డు నందు కమ్యూనిటీ హాల్ నందు దరఖాస్తుల స్వీకరించారు. అమరచింతలో అమరచింత పట్టణంలోని వివిధ వార్డులలో మరియు మండల పరిధిలోని కృష్ణ పల్లి గ్రామంలో శనివారం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. రెండు రోజులు సెలవులు ఈనెల 31 జనవరి 1 రెండు రోజులు ప్రభుత్వం సెలువులుగా ప్రకటించింది ,తిరిగి జనవరి 2 సోమవారం మంగళవారం నుంచి దరఖాస్తులు స్వీకరణ



పెద్దమందడీలో..

ప్రారంభమవుతుందని సంబ ధిత అదికారులు తెలిపారు.

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అబ్రహం లింకన్ తెలిపారు. మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శనివారం ప్రజా పాలన ద్వారా సర్వే నిర్వహణను చేపట్టారు.గ్రామస్తుల నుండి దరఖాస్తులతో పాటు పలు అంశాలపై వివరణను తీసుకున్నారు.అభయ హస్తం కింద మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రైతు బరోసా, చేయూత వంటి పథకాలకు సంబంధించి అదికారులు నమోదు ప్రక్రియను కొనసాగిస్తారని సూచించారు.ప్రజలందరూ దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత జిరాక్స్ కాపీలను అధికారులకు సమర్పించి ప్రజా పాలనను జయప్రదంగా చేయాలని వెల్లడించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగన్న, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, మండల నాయకులు హనుమాన్ రావ్, మహదేవన్ గౌడ్, విజయ్, కొండన్నఆయా శాఖల అధికారులు గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : మూడవరోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి పట్టణంలోని 11 వ వార్డు రాంనగర్ కాలనీలో తాపీ మేస్త్రీల సంఘ భవనం 31 వ వార్డు కేటీఆర్ కాలనీలో బస్తీ దావకాన వద్ద ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు అధికారులతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను ఆయన స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలు పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను నెరవేర్చడం జరిగిందని మిగిలిన హామీలను ప్రజలకు అందించేందుకు ప్రజా పాలన అనే కార్యక్రమం ప్రారంభించి అభయ హస్తం అనే ఒకే దరఖాస్తులు అవసరమైన పథకాలను లబ్ధి పొందే విధంగా అభయహస్తం దరఖాస్తులను రూపొందించి వాటిని స్వీకరించడం జరుగుతుందని సెలవు దినాల్లో తప్ప మిగతా పని దినాలలో జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేర్చడం జరుగుతుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు గత పాలకులు వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేశాము అని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ సమస్యలు చూస్తే అన్ని



వనపర్తిరూరల్‌లో..

అలాగే ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి 11వ వార్డు కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి 31 కౌన్సిలర్ రాధాకృష్ణ కోఆప్షన్ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట రాజయ్య అన్నారు మండల పరిధిలోని కల్వరాల్ల గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల ను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రతి ఒక్కరు గ్రామాలలో అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గ్రామాలలోని మంజూరు చేయడం జరుగుతుందన్నారు ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు అఖిల్, తిరుపతయ్య, నరసింహ ఎంపీడీవో కథలప్ప, తదితరులు పాల్గొన్నారు

పెద్దమందడి : ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించేందుకే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెఘారెడ్డి అన్నారు. పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి హాజరయ్యారు. ప్రజా పాలన ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్మని మేగారెడ్డి అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి, ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించాలన్నారు. ప్రతిరోజు అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజల నుండి అప్లికేషన్స్ తీసుకుంటారని తెలిపారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేయని వారి నుంచి జనవరి ఆరు తర్వాత కూడా అప్లికేషన్లు తీసుకుంటారని, పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ అంజనమ్మ, తహసీల్దార్ కిషన్ నాయక్, ఎంపీఓ. శ్రీరాంరెడ్డి, ఆర్ఐ.తిరుపతయ్య, ఏఈ పిఆర్.రాజేష్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ హరీష్ కుమార్, డాక్టర్.మంజుల, ఏఈఓ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో..



వీపనగండ్లలో..



పెబ్బేరులో..

మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన బియ్యాని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

కేంద్ర ఆహార సంస్థ, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కు మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన బియ్యాన్ని వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సి.యం.ఆర్ ధాన్యం సేకరణపై నిర్వహించిన సమీక్షలో వనపర్తి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ పాల్గొన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్.సి. ఐ కి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వకపోవడానికి గల



కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు . డిసెంబర్ 31 వరకు రాష్ట్రం నుండి దాదాపు 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎఫ్.సి. ఐ. ఇవ్వాల్సి ఉందని తద్వారా ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు ఆగిపోయాయని మంత్రి తెలిపారు. రైస్ మిల్లర్లు వారి సామర్థ్యం మేరకు మిల్లు ఆడించి యుద్ధప్రాతిపదికన ఎఫ్.సి. ఐ. సివిల్ సప్లై కు బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సివిల్ సప్లై అధికారులను ఆదేశిస్తూ రైస్ మిల్లులకు ఇప్పటి వరకు ఇచ్చిన వడ్లు, అందుకు రావాల్సిన బియ్యం, ఇప్పటి వరకు ఇచ్చిన ధాన్యం వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో బియ్యం ఇయ్యని రైస్ మిల్లులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 26 యాక్ కంటే ఎక్కువ బియ్యం పెండింగ్ ఉన్న రైస్ మిల్లులకు గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులు ఎవైనా ఉపేక్షించేది లేదని కరాఖండీ గా చెప్పారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కొండల్ రావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికార యంత్రాంగం సిద్ధం

నవతెలంగాణ వనపర్తి రూరల్

క్షేత్రస్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు గోపాలపేట మండలంలోని బుద్ధరం గ్రామ పంచాయతీలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి వనపర్తి వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇప్పటికే ఒక గ్యారంటీ అమలు చేయడం జరిగిందని మిగిలిన 5 గ్యారంటీల అమలుకై అధికారులు ప్రజల వద్దకే వచ్చి అభయ హస్తం దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభయ హస్తం లో ఉన్న 5 సమస్యలతో పాటు ఇంకా ఇతర ఏమైనా వ్యక్తిగత లేదా గ్రామ సమస్యలు ఉంటే దరఖాస్తులు తీసుకోడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . బుద్ధారం లో ఇప్పటి వరకు 850 దరఖాస్తులు వచ్చాయని, జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తు లు ఇవ్వవచ్చునని ఆయన తెలియజేశారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కరించే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అందుకు అధికారులు అంకిత భావంతో పని చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు. అంతకు ముందు కలెక్టర్ వనపర్తి పట్టణంలోని 25 వ వార్డు పీర్లగుట్ట ప్రజాపాలన కార్యక్రమానికి సైతం హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 48 గంటల్లోనే రెండు హామీలు నెరవేర్చడం జరిగిందనీ, మిగిలిన హామీలను అర్హులైన ప్రతి లబ్దిదారులు అందించేవిధంగ ప్రజల వద్దకే అధికారులు వచ్చి అభయ హస్తం ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని ఇప్పుడు ఇచ్చే దరఖాస్తులను అధికారులు పరిశీలించి అర్హులందరికీ 100 రోజుల్లో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం జనవరి 6 తో ముగిసిపోదని ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజల సమస్యలు దరఖాస్తు రూపంలో తీసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. పేద ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే గా తాను తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట తహశీల్దార్, ఎంపీడీవో, సర్పంచ్ పద్మ ఎంపిటిసి శ్రీదేవి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

'విద్యారంగంలో చరిత్రను వక్రీకరించోద్దు '



వనపర్తి రూరల్ : బారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని సూర్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం స్వాతంత్రం, ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలు గల జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లేష్ ఎగురవేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ.ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలను గమ్యాలుగా చేర్చి అధ్యయనం పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో 1970 డిసెంబర్ 30,31 తేదీలలో కేరళ రాష్ట్రంలోని ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ అనేకమంది విద్యార్థి నాయకుల్ని ఎస్ఎఫ్ఐ కోల్పోయిందని.దేశానికి స్వాతంత్రం వచ్చినా నేటికి ప్రభుత్వం,పాలకులు మారుతున్న విద్యార్థి యొక్క భవిష్యత్తు మారలేదన్నారు.బీజేపీ ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో చరిత్రను వక్రీకరిస్తూ తీసుకొచ్చిన సిఫార్సులు వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అంతకుముందు దేశ స్వతంత్ర పోరాట సమరయోధులు భగత్ సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్,భరత్,అవినాష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా చూడాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్



తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అధికారి పై ఉందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు శనివారం ఆత్మకూర్ మండ లంలోని కత్తెపల్లి, బాల కిష్టాపురం గ్రామాలల్లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా ఆ గ్రామాలలో అభయ హస్తం ప్రజాపాలన దర ఖాస్తుల స్వీకరణ సాఫీగా జరుగుతుండడం పై అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం ప్రత్యేక అధికారి బీరం సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఆత్మకూరు మండలం తాసిల్దార్ రాజు, పంచాయతీ సెక్రెటరీ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ వనపర్తి రూరల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు తూడి మెగా రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శనివారం నాడు ఎస్ఎఫ్ఐ నేతలు అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్య రంగ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన దుస్థితి ఏర్పడిందని రాష్ట్రంలోనూ వనపర్తి నియోజకవర్గం లో విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏడు ఏడు తొమ్మిది రెండు కోట్ల రూపాయలు పెండింగ్లో ఉంచడం వల్ల విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని పెరుగుతున్నటువంటి ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేసి విద్యాపరంగా అభివృద్ధి చేసి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు మెగా రెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యుగేందర్ మల్లేష్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



జాప్యం వహించిన మిల్లులపై క్రిమినల్ చర్యలు తీసుకోండి : కలెక్టర్



నవతెలంగాణ- కందనూలు

సిఎమ్ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)ను ఎఫ్సిఐకి సకాలంలో అందించకుండా పెండింగ్ పెట్టుకున్న రైస్ మిల్లర్లపైన పీడీ యాక్ట్ నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎమ్ఆర్) డెలివరీ ప్రక్రియ పై మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం తీసుకున్న రైస్మిల్లర్లు. సకాలంలో సీఎమ్మార్ అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్న మిల్లర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు ఆయా రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం నిల్వలు విజిలెన్స్ తనిఖీ చేసి, నిల్వల్లో వ్యత్యాసం వచ్చిన మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సిఎమ్ఆర్ పెండింగ్ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.కల్వకుర్తి శ్రీ లక్ష్మీ వెంకట నరసింహస్వామి పారాబైడ్ రైస్ మిల్ ఇప్పటివరకు ఒక ఏసీకే కూడా ఎఫ్ సి ఐ కి అందించకుండా 13 ఏసీకేలు పెండింగ్లో ఉండడంపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు .సీతారా మాంజనేయ ఇండస్ట్రీట్ గుడిపల్లి 162 ఏసీకేలు పెండింగ్ ఉండడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.50శాతం పెండింగ్ ఒకే మిల్లులో ఉండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.తనిఖీలు నిర్వహించి ధాన్యాన్ని పరిశీలించాలని కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్, డిఎం సివిల్ సప్లై బాల్రాజ్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్, అసోసియేషన్ కార్యదర్శి రవి కుమార్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు భేకాతారు...

- ప్రజా పాలన కార్యక్రమంలో వసతులు శూన్యం

నవ తెలంగాణ- కందనూలు

కనిపించని హెల్ప్ డెస్క్, తాగునీరు, వైద్య సిబ్బంది, జాడ లేని ఇతర ఫిర్యాదుల కౌంటర్, కౌంటర్లు ఏర్పాటు చేయడంలో విఫలం, దరఖాస్తుల పారాలు కొరత, జిరాక్స్ తీసుకొచ్చుకోవాలన్న పంచాయతీ కార్యదర్శులు, జిరాక్స్ సెంటర్లను ఆశ్రయిస్తున్న దరఖాస్తుదారులు, ఇదే ఆసరాగా పది రూపాయలకు అయ్యే ఖర్చును మించి అదనంగా 50 రూపాయలకు ఇస్తున్న జిరాక్స్ సెంటర్లు, కనిపించని ఇతర శాఖ సిబ్బంది అధికారులు, సమస్యలపై సతమతమవుతున్న ప్రజలు "ఫస్ట్ రోజు హిట్ మూడవ రోజు పట్" అన్నట్టు వ్యవహరిస్తున్న టీం లీడర్ సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి చొరవ తీసుకోవాలి.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలందజేస్తాం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గారెంటీయుల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కల్వకోల్, దేవుని తిరుమలాపూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా పాలన మరచి కుటుంబ పాలనకు పెద్దపీట వేసిందని కానీ కాంగ్రెస్ పార్టీని నమ్మి పూర్తి మెజార్టీ ఇచ్చిన ప్రజలకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లైన మహాలక్ష్మి, గృహలక్ష్మి, రైతు భరోసా, చేయూత ,ఇందిరమ్మ ఇండ్లు ,యువ వికాసం వంటి పథకాలను అమలు చేస్తామని దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాసులు, ఎంపీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి సత్యం, కల్వ కోల్ సర్పంచ్ ఉజ్వల, పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి తాసిల్దార్ యూస్ అలీ, ఎంపీడీవో కృష్ణయ్య ఎంపీటీసీలు రవికుమార్ ఆంజనేయులు, శశికళ శివశంకర్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ యేసయ్య విజయుడు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ మండలం లోని దేశిటిక్యల్ గ్రామంలోని పశువైద్య శాలను జిల్లా పశుసం హర్ధ క శాఖాధికారి డా. జి.వి. రమేశ్ శనివారం తనిఖీ చేశారు. పశు వైద్య శాల లోని రికార్డులను, ఎల్.ఎస్., మెడిసిన్ రికార్డులను తనిఖీ చేశారు, రైతులతో సిబ్బంది పనితీరును.సీజనల్ గ వచ్చే వ్యాధులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది సమయ పాలన పాటించాలని ఇచ్చిన టార్గెట్‌లు పూర్తి చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని రైతులనుంచి ఎలాంటి పిర్యాదులు రాకుండా విధులు నిర్వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో వి.ఏ.పి.శ్రావణి, ఒ.ఎస్.పుల్లయ్య లు ఉన్నారు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలి

నవతెలంగాణ- తెలకపల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని బీఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ కన్వీనర్ సృజన అన్నారు శనివారం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై రివ్యూ సమావేశం మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించాయని, మళ్లీ ఈతప్పిదాలు పునరావృతం కాకుండా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, ఉపాధ్యక్షులు మల్లేష్, బిఎస్పి సీనియర్ నాయకులు మొగులయ్య బాలరాజు రాజేష్ శ్రీకాంత్ నాయకులు శివ,చంద్రయ్య,రమేష్, శ్రీకాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మండల కేంద్రంలో బాయ్స్ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివ వర్మ మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఏర్పడి 54 సంవత్సరాలు అయిందని సంఘం ఏర్పడినప్పుడు నుంచి నిరంతరం విద్యారంగా సమస్యల పైన సమరసిర పోరాటాలు నిర్వహించిందని ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్ర నగరంలో ఏర్పడి స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజమైన లక్ష్యాలతో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అనేకమంది స్వతంత్ర సమరయోధుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తుందని అధ్యయనం పోరాటం నినాదాలు ఎంచుకొని నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై రాజిలేని పోరాటాలు చేసిందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏ రామకృష్ణ మండల కార్యదర్శి నందకుమార్ గోవర్ధన్ భైరవ వంశీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్దులకు వైద్య సంచార వైద్య శిబిరం

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్: రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో గగ్గలపల్లి గ్రామంలో వృద్దులకు సంచార వైద్య శిబిరం నిర్వహించారు. .ఈ సంచార వైద్య శిబిరానికి జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట్ దాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి నాయక్ హాజరయ్యారు.ఈ సంద్భంగా డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ.డా. వెంకట్ దాస్ మాట్లాడుతు.. సీనియర్ సిటిజన్స్ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంచార వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రక్త పరీక్షలు, బి.పి. పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ రెడ్ క్రాస్ సెక్రటరీ సి. రమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, ఎమ్.సి. మెంబర్ కృష్ణ రావు, కేశవులు,డా.ఉమెర, వినోద్, వనజ, స్వప్న ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో 384 కేసులు పరిష్కారం



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని సీనియర్, జూనియర్ సివిల్ కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం 384 కేసులను పరిష్కరించారు. సీనియర్స్ సివిల్ జడ్జి శ్రీదేవి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. అందులో 24 బ్యాంకు కేసులు పరిష్కారం అయ్యాయి. జూనియర్ సివిల్ జడ్జి కేసులో 170 కేసులు పరిష్కారం కాగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 180 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ క్షణికావేశంలో చిన్న చిన్న విషయాలకు గొడవపడి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రాజీమార్గంతో ముందుకు సాగితే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకున్న వారిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి జూపల్లి

నవతెలంగాణ- కొల్లాపూర్/ పెద్దకొత్తపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. సంబంధిత అభయహస్తం పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులకు అధికారులు విధిగా సమగ్ర వివరాలు చదివి వినిపించి, ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని పూరించాలన్నారు. దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సూచించారు. దరఖాస్తుదారులకు తాగునీరు, టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అర్హులకు ప్రభుత్వ పథకాలను అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పథకం లబ్దిదారునికి చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు మంత్రి జూపల్లి

ప్రజలకు సేవ చేసేందుకే ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారని, కానీ సమస్యల పరిష్కారం కోసం తమ్ వద్దకు వచ్చే సామాన్యులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారుల దగ్గరికి పోతే లంచం డిమాండ్ చేశారని, ఇప్పటికే కొన్ని డబ్బులు కూడా ముట్టజెప్పానని ఓ మహిళ మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి... లిఖితపూర్వక ఫిర్యాదు చేయాలని, ఆధారాలు సమర్పిస్తే... విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నాయకులు, అధికారులు ఎవరైనా సరే ప్రజలను ఇబ్బందులు పెడితే సహించేది లేదని మంత్రి జూపల్లి హెచ్చరించారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తాం: మంత్రి జూపల్లి

ప్రజా పాలనలో ఎవరైనా డబ్బుల వసూలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఆరోవ వార్డు కౌన్సిలర్ మేకల రమ్య నాగరాజు ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నేరుగా ప్రజలతో మాట్లాడారు. ప్రజలు సిలిండర్లపై, భూమార్పిడి అంశాలపై డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత గ్యాస్ అధికారులతో మంత్రి ఫోన్లో మాట్లాడారు. తాహాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం సంక్షేమాలకు ప్రజలు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి జూపల్లి చెప్పారు.సంబంధిత మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు, పోటీ చేసిన ఓడిన వారినీ హెచ్చరించారు. వచ్చేనెల కొత్త సంవత్సరం జనవరి 15వ తేదీ వరకు ప్రజల ఇండ్లలో సిలిండర్ లేకపోతే వచ్చే ఎన్నికలలో ఎవరికి టికెట్ ఇవ్వబడదని ఆయన ఖరాకండిగా తెలిపారు. అదేవిధంగా పార్టీలకతీతంగా అందరూ ప్రజల దగ్గరికి వెళ్లి సంక్షేమల కోసం దరఖాస్తులను స్వీకరించాలని చెప్పారు.ఎంతో సమిష్టి కృషితో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. వారిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా పాలన ఉంటుందన్నారు. ఎవరైనా డబ్బులు ఆశిస్తే బాధితులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. సంబంధింత అధికారులపై తక్షణ చర్యలు ఉంటాయన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహముదా బేగం ఖాదర్ పాషా,కౌన్సిలర్స్ శ్రీదేవి గౌతమ్ గౌడ్, నరసింహారావు, డాక్టర్ పగిడాల శ్రీనివాస్, కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, ఆర్డిఓ పుచ్చకాయల నాగరాజు, కమిషనర్ సొంటె రాజయ్య, తాహాసిల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మిల్లర్లు మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, సీఎంఆర్ టార్గెట్ పూర్తి చేయాలి

నవ తెలంగాణ- కందనూలు

హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డిఎస్ చౌహాన్,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ.... వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్.సి. ఐ కి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వకపోవడానికి గల కారణాలను మంత్రి సమీక్షించారు. డిసెంబర్ 31 వరకు రాష్ట్రం నుండి దాదాపు 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎఫ్.సి. ఐ. ఇవ్వాల్సి ఉందని తద్వారా ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు ఆగిపోయాయని మంత్రి తెలిపారు. మిల్లర్లు వారి సామర్థ్యం మేరకు మిల్లు ఆడించి యుద్ధప్రాతిపదికన ఎఫ్.సి. ఐ. సివిల్ సప్లై కు బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్లను సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులను తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కే సీతారామారావు, ఎస్ఓ ఏం. స్వామి కుమార్, డిఎం సివిల్ సప్లై బాలరాజ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని నాగమణి, సిసిఐ, డిఆర్డిఏ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో కాలిపోయిన విద్యుత్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్

-విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం

-ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఉన్న 50 మెగావాట్ల విద్యుత్తు పవర్ ట్రాన్సార్మర్ కాలిపోవడంతో విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీంతో అధికారులు అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. గత 20 రోజుల క్రితం పవర్ ట్రాన్సార్మర్ కాలిపోయినప్పటికీ ఇంతవరకు ట్రాన్సార్మర్ స్థానంలో మరో ట్రాన్సార్మర్ బిగించలేదు. దీంతో సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుండడం వల్ల వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. 132/33 కెవి సబ్ స్టేషన్ లో 50 మెగావాట్లకు సంబంధించిన మూడు ట్రాన్సార్మర్ ఉండగా అందులో ఒకటి కాలిపోయింది. దీంతో 14 ఫీడర్లకు మిగతా రెండు పవర్ ట్రాన్సార్మర్ల ద్వారానే విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. దీంతో తరచూ ఓవర్ లోడ్ సమస్య తలెత్తి 33/11 కెవి సబ్ స్టేషన్ లకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు. గత వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. కల్వకుర్తి నియోజకవర్గం లో ని అన్ని ప్రాంతాలకు ఇక్కడి నుంచే విద్యుత్ సరఫరా అవుతుంది.

-తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కరెంటు సమస్య మొదలైంది అంటూ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అధికార పార్టీకి చెందిన నాయకులు పై పడుతున్నారు. గతంలో వ్యవసాయానికి 16 గంటల నుంచి 18 గంటల విద్యుత్ సరఫరా మాత్రమే జరిగేదని ప్రస్తుతం 22 గంటలకు పైగానే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికార పార్టీ నాయకులు తెలిపారు.

అర్హులైన పథకాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ కందనూలు



ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూల్ మండలంలోని వనపట్ల, నాగర్ కర్నూల్ పట్టణంలోని 4వ, 5వ వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ శనివారం సందర్శించి పరిశీలించారు. . కలెక్టర్ వెంట నాగర్ కర్నూలు ఎంపీడీవో కోటేశ్వర్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ యాదయ్య గ్రామ సర్పంచ్ రజిత మన్యపు రెడ్డి, సెక్రటరీ పంచాయతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వంగూరు : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయాసం దరఖాస్తు ప్రతి ఒక్కరు చేసుకోవాలని జడ్పిటిసి కెవిఎస్ రెడ్డి అన్నారు . శనివారం వంగూరు మండలంలోని పలు గ్రామాలలో సందర్శించిన మండల జడ్పీటీసీ కెవిఎన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి అన్నారం తుమ్మలపల్లి వెలుమలపల్లి, కోనాపూర్ గ్రామాలలో పర్యటి ంచిన. కె ఎల్ ఐ జల సాధన సమితి అధ్యక్షులు వంగూరు మండల జడ్పీటీసీ కెవిఎస్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావ్‌పాల్గొన్నారు

ఉప్పునుంతల :28వ తేదీ నుండి గ్రామాలలో ప్రారంభించిన అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమాన్ని కార్యనిర్వాహణ ఏర్పాట్లు చేసి మమ అనిపించి మూడు రోజులకు శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అయ్య వారిపల్లి, పిరోటవానిపల్లి, ఈరటోనిపల్లి, గువ్వలోని పల్లి గ్రామాలలో ఏమాత్రం ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజాపాలన కార్యక్రమాలు దర్శనమిస్తున్నాయి. ఎవరు చూస్తారు ఎందుకులే అన్నట్లు వ్యవహరిస్తూ ప్రజాపాలన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా మిగిలిన గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమనికి ముఖ్యమంత్రి, సిఎస్, కలెక్టర్ల జారీచేసిన ఆదేశాలు పాటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఏర్పాటు చేయాలని వివిధ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

తిమ్మాజిపేట : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయ హస్తంలోని గ్యారెంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రజల నుండి పకడ్బందీగా స్వీకరిస్తున్నామని అధికారులు తెలిపారు. తిమ్మాజిపేట మండలంలోని మరికల్ హేమ్లనాయక్ తండా బాజీపూర్ లక్ష్మీ నాయక్ తండ పలు గ్రామాలలో ప్రజలు శనివారం అభయా హస్తంలో భాగంగా మహాలక్ష్మి గృహలక్ష్మి రైతు భరోసా చేయూత ఇందిరమ్మ ఇండ్ల పథకాలలో లబ్ధి పొందడానికి దరఖాస్తులను అధికారులకు ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన కౌంటర్లలో అందజేశారు. ఎంపీడీవో కరుణాశ్రీనోడల్ అధికారి గోవిందరాజులు తాసిల్దార్ జెకె మోహన్ ఎంపీడీవో కరుణశ్రీ మండల విద్యాధికారి శ్రీనివాసులు ఎంపీ ఓ బ్రహ్మచారి ఏపీఓ నరసింహులు పర్యవేక్షించారు.

ఊరుకొండ: ఊరుకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చెపట్టిన ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో భాగంగా ఊరుకొండ గ్రామంలో "ప్రజా పాలన" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులతో పాటు ఆరు గ్యారంటీల అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమోద్ కుమార్, ఆశ వర్కర్ రాధ, శారద, గ్రామస్తులు గణేష్, కృష్ణయ్య, పరశు రాములు, నరసింహ, వెంకటేష్, అనిత, బక్కమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : నూతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గారంటీ పథకాలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముష్టిపల్లి ,చంద్రకల్ గ్రామాలలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీ పథకాల కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, ఎంపీటీసీ కాజా, కవి, గాయకుడు, డాక్టర్ గాదరి చంద్రశేఖర్, చంద్రకల్ సర్పంచ్ బాల నరసింహ, ఎదురవపల్లి కాశన్న పాల్గొన్నారు.

ముదిరాజ్ లు రాజకీయంగా ముందుకు రావాలి

వెల్దండ : ముదిరాజ్ కులస్తులు రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీలో నిలిచి రాజకీయంగా ముందుకు రావాలని మండల ముది రాజ్ సంఘం కోశాధికారి గొడుగు చంద్రయ్య ముది రాజ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో శనివారం ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముది రాజ్ కులస్తులంతా ఏకతాటి పైకి వచ్చి హక్కులను కాపాడుకోవాలనీ అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ-డి నుంచి బీసీ-ఎ లోకి మారుస్తా మన్నా హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.వచ్చే సర్పంచ్ ఎన్నికలలో చేర్యార్ గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేస్తానని అన్నారు.

50 లక్షల వ్యయంతో రోడ్డు మార్గం

తిమ్మాజిపేట : మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సమీపంలో నరసన్న గుట్టపై వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై నుండి కిందికి వచ్చేందుకు రోడ్డు మార్గం పనులను చిలుక సురేందర్ రెడ్డి ప్రారంభించారు. కోడిపర్తి గ్రామానికి చెందిన దాతలు ఎస్ వి కే కన్స్ట్రక్షన్స్ అధినేతలు చిలుక సురేందర్ రెడ్డి చిలుక రాజేందర్ రెడ్డి నరసన్న గుట్ట పై నుంచి కిందికి రోడ్డు మార్గం చేయుటకు ముందుకు వచ్చారు. తండ్రి చిలుక కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం 50 లక్షల వరకు నిధులు స్వామివారి ఆలయం గుట్టపై నుంచి కింది వరకు రోడ్డు మార్గం చేసేందుకు శనివారం పనులను ప్రారంభించారు. రూ. 50 లక్షల ఖర్చు చేయుటకు ముందుకు వచ్చిన దాతలకు ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు ఆలయ కమిటీ సభ్యులు రాందేవ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి రామ చంద్రారెడ్డి రాందేవ్ రెడ్డి సర్పంచ్ సత్యం యాదవ్ శ్రీనివాస్ రెడ్డి ,ఎల్లారెడ్డిపాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభింభం

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో శనివారం పాలమూరు యూనివర్సిటీ మరియు ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత చికిత్స శిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ శిబిరాన్నిని పాలమూరు యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గాలన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ మరియు పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవునికి జీవితంలో ముఖ్యమైనది ఆరోగ్యమని అందుకే పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యమని అన్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం బాగా ఉండాలంటే చెడు వ్యసనాలను మానుకోవాలని, ప్రతిరోజు యోగా వ్యాయామం వంటి కార్యక్రమాలు ప్రతిరోజూ చేస్తే అనారోగ్యం దరిచేరాదని ఆయన సూచించారు. ఈ మహెూత్తర కార్యక్రమం చేపట్టిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీర్ఘ రోగాలు చిన్నపిల్లల రోగాలు గర్భకోశ వ్యాధులు వంటి చికిత్సలు చేస్తున్నారని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ , జెడ్పిటిసి మేకల గౌరవమ్మ చంద్రయ్య యాదవ్, సర్పంచ్ ఉజ్వల, ఎస్వీఎస్ డాక్టర్ వినోద్ ,జనరల్ ఫిజీషియన్ ఫిజియోథెరపీ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ చిట్టిబాబు, పెద్ద కొత్తపల్లి ఎంబిబిఎస్ డాక్టర్ రోహిత్ , మాజీ ఎంపీటీసీ యేసయ్య, మాజీ సర్పంచ్ విజయుడు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, కురుమయ్య మధు ,ఈదన్న చిటమోని ,వెంకటస్వామి, బిచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

లోక్ అదాలత్ తో అంతిమ తీర్పు

నవ తెలంగాణ - కందనూలు

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ పథకంను అమలు చేయడం జరుగుతుందని, ఈ పథకం ద్వారా చిన్న తరహా కక్షిదారులు రాజీ పడి కేసు లేకుండా చేసుకునే అవకాశం ఉందని చైర్మన్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు హాల్లో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా 30.12.2023 నాడు 10,586 సివిల్ క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని, కోర్టు జరిమానల ద్వారా 91లక్షల 83 వేల 448 రూపాయలు సమకూరినవని తెలిపారు. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించి కేసులు పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి. మౌనిక , బార్ అసోసియేషన్ సెక్రటరీ పర్వత్ రెడ్డి, సిబ్బంది సూపరింటెండెంట్ దేవిక, సిబ్బంది కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మేకల నాగరాజు

నవ తెలంగాణ కందనూలు

ముదిరాజ్ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజు నియమితులయ్యారు.ఈ సందర్భంగా మేకల నాగరాజు మాట్లాడుతూ ఒకరికి మరొకరు తోడని సమూహంగా ఉంటేనే బలమని ,ఉమ్మడి సమిష్టి నిర్ణయాలతోనే సమాజంలో ఎదుగుదల సాధ్యమని,జిల్లాలో ముదిరాజ్ లను ఐక్యం చేస్తూ, ముదిరాజ్ కులస్తులు అభ్యున్నతికి ,పురోగతికి, సంక్షేమానికి, సామాజిక, ఆర్థిక , రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి కి కృషి చేస్తానని ,ముదిరాజుల బంగారు భవితను కోరుతూ వారి ఉన్నతికి పాటు పడతానని తెలియజేశారు.

నూతన సంవత్సరానికి స్వాగతం

నవతెలంగాణ - ఉప్పునుంతల



బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో కేకు కట్ చేసి 2023 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2024 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సంవత్సరంలో పాఠశాలలో జరిగిన వివిధ సంఘటనలను నెమరు వేసుకోవడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ సార్, బాలమణి, వెంకటేష్, పద్మావతి మాట్లాడుతూ.. ఈ ఒక్క రోజుకే సంతోషం పరిమితం కాకుండా అందరూ విద్యార్థులు గత సంవత్సరం చేసిన పొరపాట్ల నుంచి నేర్చుకోవాలని, ఓటములనే విజయానికి మెట్లుగా మలుచుకోవాలనిన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పరమేష్ , స్వర్ణ , అనిత పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ లో అగ్నిప్రమాదం.

అగ్ని ప్రమాదంలో 9 లక్షల ఆస్తి నష్టం

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని గగ్గలపల్లి సోలార్ ప్లాంట్ లో శనివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు పెను ప్రమాదం తప్పింది ఈ ప్రమాదంలో సోలార్ ప్లాంటు కు సంబంధించిన కేబుల్ లు దగ్ధం కావడంతో తొమ్మిది లక్షల నష్టం వాటిల్లిందని అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి తెలిపారు ఫైర్ సిబ్బంది రాఘవేందర్ గోవిందు జగన్మోహన్ కిషోర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జోగులాంబ గద్వాల
ఆదివారం | డిసెంబర్ 31, 2023 | www.navatelangana.com

ప్రతిభను వెలికి తీసేందుకే గురుకులాలు

జోగులాంబ గద్వాల: విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకే గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ నందు తెలంగాణ ప్రభుత్వము జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు, బలహీన వర్గాల విద్యార్థినీ, విద్యార్థులు వివిధ గురుకులాల విద్యాసంస్థల్లో 5వ తరగతిలో అడ్మిషన్స్ కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష(వీటీజీసెట్-2024-25)కు జనవరి 6లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ,2024- 2025 కు సంబంధించిన టి.జి సెట్ 5వ తరగతి గురుకుల ప్రవేశాల కొరకు ఏర్పాటు చేసిన గోడ పత్రికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గురుకులాలు దోహదం చేస్తాయని తెలిపారు. 2024-25 విద్య సంవత్సరం ఇంగ్లీష్ మీడియం దరఖాస్తులు ప్రారంభం తేదీ: 18-12-2023 నుండి చివరి తేదీ:06-01-2024, ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రఘు , డి.ఈ.ఓ సిరాజుద్దీన్, ప్రిన్సిపల్స్ లక్ష్మీనారాయణ, కేజా, పాల్గొన్నారు.

అలంపూర్ పట్టణంలో 5వ, 6వ వార్డులలో ప్రజాపాలన

అలంపూర్ : పట్టణంలో 5వ, 6వ వార్డులలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటెష్, మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య హాజరై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రతిజ్ఞ ను చదివి వినిపించారు. జిరాక్స్ సెంటర్లలో ఎలాంటి దరఖాస్తులు తెచ్చుకో రాదని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ మేఘనాథ్ గౌడ్, కౌన్సిలర్లు సుస్మా లక్ష్మీదేవమ్మ, పిఎసిఎస్, చైర్మన్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటరామయ్యశెట్టి, మైనార్టీ నాయకులు రుక్మీద్దిన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతి లక్షణం పైన దృష్టికి అల్లికరించాలి

- విద్యాధికారి శివప్రసాద్



నవ తెలంగాణ- ఉండవెల్లి.

ప్రభుత్వ పాఠశాలలో నీ విద్యార్థులకు ఉన్నతి లక్షణం పైనే ప్రధానోపాధ్యాయ దృష్టికి అందికరించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు.శనివారం మానవపాడు,ఉండవల్లి మండలాల్లోని ప్రధానోపాధ్యాయులతో అలంపూర్ చౌరస్తా లోని విశ్వ శాంతి డిగ్రీ కళాశాల యందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వెనుకబడిన విద్యార్థిని ఆధునిక పద్ధతి బోధనాలతో ఆసక్తి కలిగించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకొని ఉపాధ్యాయులు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాలను ప్రధానోపాధ్యాయులు పరిశీలన చేయాల్సి ఉంటుందని వారు తెలిపారు. రోజువారిగా డైరీ రిపోర్టర్ రాసుకొని విద్యార్థికి అర్థమయ్యే పద్ధతిలో టెక్స్ బుక్ ల ద్వారా ఇంప్రూవ్ చేసుకుని ముందుకు సాగాలని వారి కోరారు. ప్రత్యేక తరగతి గదుల ద్వారా విద్యా బోధించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ రామకృష్ణ విష్ణు ఆయా పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మూడో రోజు దరఖాస్తుల వెల్లువ.

నవ తెలంగాణ ఉండవెల్లి

ప్రశాంతంగా మూడో రోజు ప్రజా పాలన వేదిక కార్యక్రమంలో అధికారులు దరఖాస్తుల స్వీకరించారు. శనివారం నాడు మండలంలోని ఇటిక్యాలపాడు గ్రామపంచాయతీలో 317 రేషన్ కార్డుల గారు మూడు వందల తొమిది దరఖాస్తులు అందజేసినట్లు కంచిపాడు గ్రామ పంచాయతీలో 444 దరఖాస్తులు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి తెలిపారు. ఇబ్బందులు ఎదుర్కొనకుండా రెండు టీముల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు దరఖాస్తు స్వీకర్ లో భాగంగా పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలన విధులపై అలసత్వం

- ప్రజాపాలన విధులకు పంగణామం పెట్టి దర్జాగా సిగరెట్ కాల్చుతున్న మల్దకల్ మండల గిర్దావార్ నాగిరెడ్డి



నవతెలంగాణ- మల్దకల్

మండలంలోని శనివారం పెద్దొడ్డి గ్రామంలో ప్రజా సమస్యల ధరఖాస్తులను స్వీకరించుటకై తెల ంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన విధులపై అలసత్వం వహి స్తూ... పంగణామం పెట్టి ప్రజాపాలన ప్రాంగణంలోనే దర్జాగా సిగరెట్ కాల్చు తున్న మల్దకల్ మండల గిర్దావార్ నాగిరెడ్డి ని జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్. గతంలో కూడా ఈ గిర్దావార్ నాగిరెడ్డి తప్పతాగి, మల్దకల్ మండల ఎమ్మార్వో కార్యాల యంలో ప్రజా సమస్యలపై వచ్చిన ప్రజల దగ్గర దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. విధులపట్ల నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఈ మహానుభావుడుపై జిల్లా అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మానవపాడు లో ప్రజా వేదిక దరఖాస్తులు.

నవ తెలంగాణ ఉండవల్లి.

మానవపాడు మండల పరిధిలోని అమరవాయి కల్వకుంట్ల గ్రామపంచాయతీలో ప్రజా వేదిక దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. శనివారం నాడు అమరవాయి గ్రామంలో 572 దరఖాస్తులు వచ్చినట్లు కనుకుంట్ల గ్రామపంచాయతీలో 374 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించార. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణారావు తాసిల్దార్ జుబేరుడ మహమ్మద్ పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు స్థానికులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

నవ తెలంగాణ గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వపు విద్యార్థులు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు శనివారం పాఠశాల హెచ్ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో 5వ తరగతి విద్యార్థులకు గురుకుల పరీక్షకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్ను పంపిణీ చేయడంతో పాటు విద్యార్థుల ప్రవేశపరీక్ష ప్రవేశానికి వారి సొంత ఖర్చులతో దరఖాస్తులు చేయించారు నేటి యువత కొత్త ఆలోచనలతో ముందుకు వెళుతూ ముందు తరాల వారిని కూడా ఆదరించి ఆదర్శంగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైనటువంటి ఓబులేష్ వీర కుమార్ రెడ్డి మరియు విద్యార్థులు గ్రామ పెద్దలు ఉన్నారు

పేద ప్రజలకు అండగా. కాంగ్రెస్ ప్రభుత్వం.

నవతెలంగాణ- ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రజా పాలన కార్యక్రమంలో సందర్శించారు...ఈ కార్యక్రమంలో డిటిసార్ శివశంకర్ గారు మరియు 12క్యాంటర్ సిబ్బంది నందిన్నె మహాదేవ్ ,నందిన్నె గ్రాస్తులు తదితరులు ఉన్నారు



మిల్లర్లు టార్గెట్ చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వానాకాలం, యాసంగి 22-23, సవంత్సరానికి సంబంధించి మిల్లర్ల కు కేటాయించిన లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం ప్రతి రోజు టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డిఎస్ చౌహాన్,ల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి కు సంబంధించి మిల్లర్ల కు కేటాయించిన లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం ప్రతి రోజు వారికీ ఉన్న లక్ష్యాలను పూర్తి చేయాలనీ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు, మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు, లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులను ప్రతి రోజు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్ , డి ఎస్ ఓ రేవతి, డిఎం సివిల్ సప్లై నిర్మల , తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలి : కలెక్టర్ వల్లూరు క్రాంతి

ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్ర పరచాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. శనివారం గద్వాల్ జిల్లాలో ఇటిక్యాల మండలం నక్కలపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ జరుగుతున్న తీరును , చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు ఆలంపూర్ శాసన సభ్యులు విజయుడు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుదారులు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 3వ రోజు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను జాగ్రత్త గా భద్రపరచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులకు అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, జిరాక్స్ కాపీ లు ఫొటోలు తదితరాలు జత చేశారా అనే విషయాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి లబ్దిదారులకు రశీదు అందజేయాలని అన్నారు. అనంతరం ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయితీ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. మహాలక్ష్మి రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు వెంకటేశ్వర్లు, నందిని, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

నమ్మకంతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

నవ తెలంగాణ ఊట్కూర్



నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజవర్గం శాసనసభ్యులు వాకిడి శ్రీహరి హాజరై ప్రారంభోత్సవం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు ప్రజలు ఇచ్చిన ఈ అవకాశానికి ప్రజలకు సేవ చేయడమే తమ నా కర్తవ్యం గా భావించడం జరుగు తుందన్నారు తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించడమే తమ కర్తవ్యం అన్నారు నియోజవర్గం అభివృద్ధి చెందాలనే తమ లక్ష్యం అన్నారు ప్రజల అభిప్రాయల మేరకు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు మక్తల్ లో నీటి వరకు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల బాలికల జూనియర్ కళాశాల ఆర్టీసీ బస్ డిపో లేవని వాటి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని పేద ప్రజలకు ఆదుకోవాలని ఉద్దేశంతో గ్రామాల్లోని ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు ప్రజా పాలన కు ప్రజలు వినిగించుకోవాలని ఆయన సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి మొట్ట మొదటిసారిగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్యం నిమిత్తం కోసం 10 లక్షల వరకు ఉచిత వైద్యం పథకం ప్రారంభించడం జరిగిందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరోగ్యారెంటీలు మంజూరు అవుతాయని పేర్కొన్నారు గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు గ్రామాల నుండి వలస వెళ్లిన వారికి సమాచారం అందించి గ్రామాలకు తిరిగి వచ్చి దరఖాస్తు చేసుకుని డ ట్లు చూడాలన్నారు తప్పని రాని పరిస్థితిలో స్థానిక ప్రజాప్రతినిధులు వారి ఆధార్ కార్డులు తీసుకొని ప్రజా పాలనలో దరఖాస్తు చేయాలని సూచించారు పార్టీలకు అతీతంగా గ్రామాల్లోని సర్పంచ్ లు చేసిన అభివృద్ధి పనుల బిల్స్ వచ్చేటట్లు చూస్తానన్నారు గ్రామాలలో అందరూ కలిసిమెలిసి అభివృద్ధి పనులు చేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు బిజ్వార్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు చూసి ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ వనజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు ప్రజల దగ్గరిని పాలన వచ్చిందన్నారు గ్రామ సర్పంచ్ గ్రామస్తులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అనంతరం జడ్పిటిసి అశోక్ కుమార్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి నారాయణరెడ్డి స్థానిక సర్పంచ్ సావిత్రమ్మ గ్రామ నాయకులు కృష్ణారెడ్డి సలీం తదితరులు మాట్లాడారు దీనికి ముందు చంద్రశేఖర్ ఆజాద్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జిల్లా చైర్మన్ ఎంపీపీ జడ్పిటిసి పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్తీక్ రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి కో క్కు శంకర .లింగం మోహన్ రెడ్డి విఘ్నేశ్వర్ రెడ్డి .రవి కుమార్ మల్లెపల్లి అశోక్ .జలాల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణు- అలంపూర్



అలంపూర్ పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ అధ్యక్షతన కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో15వ ఫైనాన్స్ నిధుల నుండి 2వ వార్డు అంబేద్కర్ కాలనీలో మంచినీటి పైప్ లైన్ మార్చుట, కొత్త వాల్స్ కొనుగోలు చేయాలని, 2వ వార్డ్ సంతోష్ నగర్ యందు పీరమ్మ ఇంటి నుండి కోటీ సవరణ ఇంటి వరకు హెచ్ డిపి పైపు లైను వేయుట, 9వ వార్డ్ లో చేనేత కాలనీలో 5 లక్షలతో నీళ్ల ట్యాంకు మరమ్మతు, నిర్వహణ వంటి తీర్మానాలు చేశారు. ఈ మేఘనాథ్ గౌడ్, కౌన్సిలర్స్ జయలక్ష్మి, ఇంతియాజ్ అలి, లక్ష్మీదేవి, సుస్మా, సరోజమ్మ సుదర్శన్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు నాగలక్ష్మి, అల్లా బకాష్ పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో ఘనంగా ఇంగ్లీష్ నైట్



నవ తెలంగాణ అలంపూర్

అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల లో వింటర్ ఫెస్ట్ వేడుకలలో భాగంగా రెండవ రోజు శనివారం ఇంగ్లీష్ నైట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పి .నాగలక్ష్మీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాగతం పలుకుతూ చేసిన జ్యాయ్ టు వరల్డ్ నృత్యం అందరినీ ఆకట్టుకున్నది. ఈ వేడుకలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఇంగ్లీషులో బిలివర్, విఆర్ డౌన్, కం ఆన్ కం వన్ టర్న్ దా రేడియో ఆన్, డ్రీమర్స్ , థిస్ ఇస్ అవర్ టైం, బోన్స్, చీప్ థ్రిల్స్ నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. ఫోర్ సీజన్స్, హూ ఈస్ హ్యాపీ, వాల్యూ ఆఫ్ యువర్ లైఫ్, షాడో,క్రేజీ స్టోరీ, ధ్రువతార, సైన్స్ ఆర్గన్స్ , మర్చంట్ ఆఫ్ వెనిస్, ఏకలవ్య తదితర నాటికలను విద్యార్థులు పదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి, పాఠశాల కరస్వామి కేఎస్ వి.రవి ప్రకాష్ మాట్లా డుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా సాంస్కృతిక విలువలతో పాటు, ఆధునికతను కూడా స్వీకరించాలని సూచించారు. నృత్యాలలో చక్కని ప్రదర్శన కనపరిచారని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి



ఇటిక్యాల : మండల పరిధిలో ని నక్కలపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ జరుగుతున్న తీరును , చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు ఆలంపూర్ శాసన సభ్యులు విజయుడు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు దారులు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 3వ రోజు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను జాగ్రత్త గా భద్రపరచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులకు అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, జిరాక్స్ కాపీ లు ఫొటోలు తదితరాలు జత చేశారా అనే విషయాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి లబ్దిదారులకు రశీదు అందజేయాలని అన్నారు. అనంతరం ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయితి లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు వెంకటేశ్వర్లు, నందిని, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే పేదలకు అభివృద్ధి సంక్షేమపథకాలు

తెలకపల్లి : కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే దేశంలో రాష్ట్రాలలో పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో సీపీఐ 99వ వార్షికోత్సవాలను సందర్భంగా భగత్ సింగ్ విగ్రహం వద్ద పార్టీ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు మర్యాద నర్సింహారెడ్డి ఎగురవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925, డిసెంబర్26న ఆవిర్భవించిన పార్టీ స్వాతంత్ర పోరాటం కదన రంగంలో దూకిందన్నారు. తెలంగాణ విముక్తి పోరాటంలోనూ, తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు నడిపిందన్నారు. 99 ఏళ్లుగా విప్లవ స్ఫూర్తితో పేద ప్రజల కోసం అంకితభావంతో పోరాడుతోందన్నారు. ప్రపంచంలో శ్రమదోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తుందన్నారు. సిపిఐ మద్దతుతోనే నియంతృత్వ బిఆర్ఎస్ ను గద్దె దించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలు ప్రకటించిందన్నారు. వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వేనెపల్లి రవీందర్ గ్రామ కార్యదర్శి అతినారపు రాములు మల్లేష్ ముత్యాలు గడ్డం రామకృష్ణ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం మల్ల చింతపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జీల్డర్ తిప్పకు సాగునీరు విషయమై ప్రభుత్వాలు కాలయాపన చేస్తే పోరాటం తప్పదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుఎస్ఎండి ఫయాజ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జంగం శివుడు అధ్యక్షత వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర సమితి సభ్యులుఎస్ఎండి ఫయాజ్ పార్టీ జెండ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ , మొల చింతలపల్లి ముక్కుడిగుండం నార్లాపూర్ గ్రామాల గ్రామాలకు సాగునీటికి మూలాధారమైన జిల్డర్ తిప్పకు సత్వరమే సాగునీరు అందించాలి. కాలయాపన చేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.1925 డిసెంబర్ 26 కాన్పూర్ నగరం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో పెద్దన్న పాత్ర వహిస్తుందిస్వాతంత్రం కోసం పోరాటం చేస్తున్న సమయంలో గాంధీజీ నెహ్రూ పటేల్ లాంటివాళ్ళు మా దేశ ప్రజలకు కొంత వెసులుబాటు కల్పించే హక్కులు కావాలని కోరగా, భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రం ఈ దేశ ప్రజలకు స్వాతంత్రం కావాలని డిమాండ్ చేయడం జరిగింది.స్వాతంత్ర అనంతరం కూడా దేశంలో బడుగు బలహీన వర్గాల మీద జరుగుతున్న , అన్యాయాలపై నిరంతరం పోరాటాల ద్వారా కృషి చేస్తూ ఉన్నది.తెలంగాణలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా రైతులను ఏకం చేసి దొరలు నవాబులు అనుభవిస్తున్న వేల ఎకరాలను పేద ప్రజలకు ఇప్పించడం జరిగింది.భారత కమ్యూనిస్టు పార్టీ లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచి ఇవ్వడం జరిగింది.మనదేశంలో అధికారం పది సంవత్సరాలు లేకపోతే పార్టీ లు మనుగడ నే ప్రశ్నార్థకం అవుతుంది. కానీ భారత కమ్యూనిస్టు పార్టీ నేటికి 99 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏ రోజు కూడా అధికారాన్ని చేపట్టకున్నా పార్టీ,పేద ప్రజల సమస్యల ధ్యేయంగా ముందుకు నడుస్తున్నది.అదేవిధంగా ఈ మొలచింతలపల్లి గ్రామంలో పోడు భూముల హక్కుల కోసం కూడా పోరాటం చేయడం జరిగింది అని గ్రామ ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఘన చరిత్రను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులచే ఆట-పాట ప్రదర్శన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, వీపనగండ్ల మండల కార్యదర్శి గోపాల్, సీనియర్ నాయకులు మామిడి చెట్ల వెంకటస్వామి, యూసుఫ్ , తుపాకులవెంకటేష్, గాలన్న కురుమయ్య స్వామి నరసింహ లక్ష్మయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



నవతెలంగాణ
నారాయణ పేట
ఆదివారం డిసెంబర్ 31,2023 www.navatelangana.com

ప్రజా పాలన దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నవ తెలంగాణ నారాయణపేట టౌన్

అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తులు ఎవరైన అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ప్రజా పాలన దరఖాస్తు పత్రాలను కొందరు జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు అమ్ముతున్నట్లు తమ దృష్టి కి వచ్చిందని, ఒకవేళ జిరాక్స్ సెంటర్ల లో అమ్మినట్లు తెలిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. జిల్లా ప్రజలకు సరిపడా దరఖాస్తులు ఉన్నాయని, ప్రజలు తమ గ్రామాలలో ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శుల వద్ద, మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో సంబంధిత అధికారులతో ప్రజాపాలన దరఖాస్తు పత్రాలను ఉచితంగా తీసుకోవాలని, డబ్బులు పెట్టి బయట కొనవద్దని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.

ప్రభుత్వ అనుమతులతో వెంచర్లు వేసుకోండి
అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

లేఅవుట్ నిబంధనలకు అనుగుణంగా వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. శనివారం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసుకున్న వెంచర్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్లు ఏర్పాటు చేసుకుని ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు. నిబంధనలకు లోబడి రియల్టీ వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తదితరులు ఉన్నారు.

పశువుల దవఖాన సబ్ సెంటర్ కు శంకుస్థాపన



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో పశువుల దవఖాన సబ్ సెంటర్ నిర్మాణం కోసం మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వనజమ్మ జెడ్పిటిసి అశోక్ కుమార్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి స్థానిక సర్పంచ్ సావిత్రమ్మ సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు సలీం కృష్ణారెడ్డి వెంకట్ రెడ్డి సిద్దు గోవర్ధన్ రెడ్డి ఏజి బుట్టు అడ్వకేట్ కాలేశ్వర్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్ రెడ్డి కొక్కు శంకర్ లింగం మల్లెపల్లి అశోక్ రవికుమార్ జలాల్ మోహన్ రెడ్డి బస్వరాజ్ గౌడ్ ఎల్కోటి నారాయణరెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి స్థానిక నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

బిల్స్ కోడిగుడ్ల బిల్స్ రాలేదని ఎమ్మెల్యే

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండించిన వంట బిల్స్ కోడి గుడ్ల బిల్స్ వచ్చేటట్లు చూడాలని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దృష్టికి నిర్వాహకులు తీసుకుని వెళ్లిన సంఘటన శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో చోటుచేసుకుంది బిజ్వా ర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి కి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో వంట నిర్వాహకులు తిప్పమ్మ పాపమ్మ కలిసి విజ్ఞప్తి చేశారు దాదాపు ఆరు నెలల వంట చేసిన బిల్స్ కోడిగుడ్ల బిల్స్ రాలేదని ఎమ్మెల్యే దృష్టికి చేసిన వెళ్లారు వీటికి గాను ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ అధికారుల దగ్గర సమస్యను తెలుసుకుని వాటి పరిష్కారం చేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు

క్రికెట్ కిట్టు పంపిణీ

మండలం బిజ్వార్ గ్రామంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి వనజమ్మ చేతుల మీదుగా నాగేష్ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నారాయణ గౌడ్ తో పాటుగా క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేకు సన్మానం

మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మక్తల్ నియోజవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలవ తో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పత్రిక విలేకరులు అజీమ్. ప్రతాపరెడ్డి విటో బా. అశోక్ జాకీర్ అశ్వక్ తదితరులు పాల్గొన్నారు





కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసుల సూచనలు పాటించాలి : డీఎస్పీ కే.సత్యనారాయణ

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నూతన సంవత్సరం సందర్భంగా నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డీఎస్పీ కే. సత్యనారాయణ ఒక ప్రకటనలో మాట్లాడుతు ఆదివారం రాత్రి యువకులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్లపైకి ఎవరు రావద్దని, పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి నేటి రాత్రి రాత్రి 8గం.నుండి ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధం. మైనర్లు,యువకులు పట్టుపడితే కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులకు ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాం, గుంపులు గుంపులుగా రోడ్లపైకి వస్తే, రోడ్లపై తిరగడం వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదని తెలిపారు. వాహనదారులు మద్యపానం సేవించి అతి వేగంతో రోడ్లపై వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికినవారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపించడం జరుగుతుంది హెచ్చరించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో గడపాలని అనవసరంగా రోడ్లపైకి రావద్దని డిఎస్పి కే సత్యనారాయణ తెలిపారు.

అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్లు ఇవ్వాలి
అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

అసలైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శనివారం జిల్లా ఆస్పత్రిలోని సదరన్ కార్యాలయంలో సదరన్ సర్టిఫికెట్ల పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు 40శాతం పైన ఉండే దివ్యాంగులకే సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల వికలాత్వ సర్టిఫికెట్లను పరిశీలించారు. ఎన్ని సదరన్ సర్టిఫికెట్లు కరెక్టు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఊట్కూరు నుండి వచ్చిన వ్యక్తి ఫారం ఫిల్ అప్ చేయడానికి 150 రూపాయలు ఇచ్చానని అదనపు కలెక్టర్ కు తెలుపగా అదనపు కలెక్టర్ మీ సేవ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీ లో ఆర్. ఎం. ఓ. పావని, డాక్టర్ చంద్ర మెదక్, డి. పి. ఎం. ఆనందం సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహా పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవ తెలంగాణ ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లో శనివారం అయ్యప్ప స్వామి 29వ మహా పూజోత్సవం కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు అయ్యప్ప స్వాములు గ్రామ పెద్దలు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

నమ్మకంతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

నవ తెలంగాణ ఊట్కూర్

నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజవర్గం శాసనసభ్యులు వాకిడి శ్రీహరి హాజరై ప్రారంభోత్సవం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు ప్రజలు ఇచ్చిన ఈ అవకాశానికి ప్రజలకు సేవ చేయడమే తమ నా కర్తవ్యం గా భావించడం జరుగుతుందన్నారు తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించడమే తమ కర్తవ్యం అన్నారు నియోజవర్గం అభివృద్ధి చెందాలనే తమ లక్ష్యం అన్నారు ప్రజల అభిప్రాయల మేరకు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు మక్తల్ లో నేటి వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల జూనియర్ కళాశాల ఆర్టీసీ బస్ డిపో లేవని వాటి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ వనజ ,జడ్పిటిసి అశోక్ కుమార్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి నారాయణరెడ్డి ,స్థానిక సర్పంచ్ సావిత్రమ్మ గ్రామ నాయకులు కృష్ణారెడ్డి సలీం పాల్గొన్నారు.

2023లో నేరాల వివరాల వెల్లడి

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి మాట్లాడుతూ జిల్లా వార్షిక నేర నివేదిక వివరాలను వెల్లడించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ప్రమాదాలను నివారించే లక్ష్యంగా పనిచేసిన జిల్లా పోలీసు యంత్రాంగం దాన్ని విజయవంతంగా పూర్తి చేసి గణనీయంగా ప్రమాదాలను తగ్గించగలిగామని ఆమె తెలిపారు జిల్లాలో మహిళలపై జరుగుతున్నటువంటి నేరాల సంఖ్య తగ్గుముఖం కావడంలో తోడ్పాటు అందించినటువంటి షీ టీం బృందాలను వారు చేసిన కృషి ఎంతగానో దోహదపడిందని ఆమె తెలిపారు ఆపత్కాల సమయంలో ప్రజలకు మేమున్నాం అంటూ నిమిషాల వ్యవధిలో చేరుకుని డయల్ 100 సేవలను మరింత మెరుగుపరచుకొని జిల్లా వ్యాప్తంగా మూడు నిమిషాల లోపు పోలీసులు సంఘటన స్థలాలకు చేరుకునేలా సిబ్బందికి నిరంతరంగా అవగాహనను కల్పిస్తూ మెరుగుపరచడం జరిగిందని జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేస్తూ జిల్లాలో ఎటువంటి గంజాయి లాంటి మత్తుపదార్థాలు లభించకుండా కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. 2022 సంవత్సరంలో 19 కేసులు నమోదయాన్ని 2023 సంవత్సరంలో 19 కేసులు నమోదయాయని జిల్లా పోలీసుల కఠోర శ్రమ వల్ల జిల్లాలో క్రైమ్ తక్కువైందని రాబోయే సంవత్సరంలో మరింత నేరాల సంఖ్య తక్కువ ఏ విధంగా చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ వనపర్తి సిఐ మహేశ్వర్ కొత్తకోట సిఐ రవిపాల్ ఆత్మకూరు సిఐ శ్రీ రత్నం డి సి ఆర్ బి ఎస్ ఐ జిల్లా ఎస్ఐలు పాల్గొన్నారు

అగ్నిప్రమాద బాధితురాలిని పరామర్శించిన నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ వనపర్తి రూరల్

23వార్డ్ వార్డులో శనివారం నాడు షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదానికి గురైన మన దీపిక లేడీస్ కార్నర్ యజమాని ఎం.స్వప్న ను పరామర్శించారు ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండి ఖచ్చితంగా ఎల్. ఐ.సి కలిగివుండాలి అని . ధైర్యంగా వుండాలని అండగా ఉంటానని తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేశారు.ప్రభుత్వం చిరువ్యాపారులకు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమములో ఛైర్మెన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి. శ్రీధర్ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్,స్థానిక కౌన్సిలర్,భువనేశ్వరి,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,చెన్న రాములు, ఉంగ్లము,తిరుమల్,యుగంధర్ రెడ్డి,ప్రేమ్ నాథ్ రెడ్డి, నందిమల్ల. రమేష్,గౌస్ సూర్యవంశము,గిరి,చిట్యాల,రాము, జోహెబ్,మంద. రాము, వాజ్రాలా,రమేష్ పాల్గొన్నారు.

ఎలాంటి కేసులైన రాజీమార్గం ద్వారానే పరిష్కరం
- న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఏ నారాయణపేట మహమ్మద్ అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయ వాదులు కలిసి లోక్ అదాలత్ కు వచ్చిన కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతు కేసులలో కక్షిదారులు పరస్పరం మాట్లాడుకుని రాజీ చేసుకుంటే ఇరు వర్గాలకు క్షేమంగా ఉంటుందని అన్నారు. నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 5142 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. జిల్లాలో 12 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కోస్గి, నారాయణపేట పరిధిలో ఉన్నాయని వాటిలో 5142 కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా రాజీ అయిన వ్యక్తులకు జిల్లా న్యాయమూర్తి మొక్కను అందజేసి అభినందించారు. సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ మాట్లాడుతు పరస్పర అవగాహన కలిగి కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతు లోక్ అదాలత్ మంచి అవకాశమని ఇరువర్గాల వారు రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతు రాజీమార్గమే రాజ మార్గమని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మీపతి గౌడ్ తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ మాట్లాడుతు లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి.

నవతెలంగాణ- కోస్గి

విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, తోటి విద్యార్థులతో పోటీ పడాలని, చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు పెంపొం దించుకోవాలని, ఎస్సై శ్రీనివాసులు అన్నారు. నారా యణపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని బోగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనను చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని, మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని విద్యార్థి దశ నుండే ఆటలపై శ్రద్ధ కనబ రచాలని అన్నారు.ఆటలు ఆడటం వల్ల శారీరకదారుఢ్యం తో పాటు చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని అన్నారు. విద్యార్థులు ఇతర వ్యాపకాలతో స్కూల్ ముగిసిన వెంటనే ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లను ఎక్కువగా వినియోగించరాదని వాటిని సక్రమంగా వినియోగించుకోకుంటే అనేక అనార్థాలు జరుగు తున్నాయని విద్యార్తులు సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు,ఇరుగు, పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యా నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

కొనసాగుతున్న' ప్రజా పాలన '
దరఖాస్తు స్వీకరణలు మంచి స్పందన

నవ తెలంగాణ మరికల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు దరఖాస్తుల స్వీకరణకు మంచి స్పందన వస్తుంది. మరికల్ మండలంలోని జిన్నారం, చిత్తనూరు, రాకొండ పూసల్ పహాడ్, ఎలిగండ్ల గ్రామాలలో ప్రజల నుంచి అభయ హస్తం, ప్రజాపాలన దరఖాస్తులను అధికారులకు స్వీకరించారు. రాకొండ గ్రామంలో అశోక్ కుమార్ రెవిన్యూ అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. జిన్నారం గ్రామంలో మరికల్ మండల డిప్యూటీ తహసిల్దార్ లత, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో రాకొండ సర్పంచ్ రాజు, జిన్నారం సర్పంచ్ భాస్కర్, చిత్తనూరు సర్పంచ్ అరుంధతి రఘునాథ్ రెడ్డి, పూసల్ పహాడ్ సర్పంచ్ యాదమ్మ, ఎలిగండ్ల సర్పంచ్ కోమటి దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ గ్రహాన్ని కాపాడుకుందాం..
ముశ్రీఫాలో యువ పుడమి నాయకుల ఎంపిక



నవ తెలంగాణ- కోస్గి..

మానవ ప్రమేయంతో రోజు రోజుకు పెరిగిపోతున్న రకరకాల కాలుష్యాల వల్ల ప్రకృతి సమతుల్యత కొరవడి జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని హరిత విప్లవ మండలి సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యాశాఖ మరియు హరిత విప్లవ మండలి సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ - విద్యార్థుల భాగస్వామ్యం అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం భూగ్రహం మాత్రమే జీవులకు నివాసయోగ్యమైనదని దాన్ని కాపాడుకోవ వలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. విద్యార్థులందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు మార్గదర్శకం వహించి విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ ఆలోచనలు కలిగించి అమలు చేసేలా శ్రద్ధ వహించాలని కోరారు. ఒకేసారి వాడి పరేసే ప్లాస్టిక్ మరియు వ్యవసాయ రంగంలో విచ్చలవిగా వాడుతున్న విషపూరిత రసాయన మందులవల్ల, పరిశ్రమల నుండి వె లువడే నీరు వల్ల భూమి కలుషితం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరానికి మించి సహజ వనరుల దుర్వినియోగం వల్ల భవిష్యత్తు అంద కారంలోకి వెళ్లడం ఖాయమన్నారు. విద్యుత్తు, నీరు, ఆహారం వృధా చేయరాదని సూచిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ఎంపిక చేసిన ఎనిమిది మంది విద్యార్థులకు బ్యాడ్జి లు అలంకరించి భూమిని కాపాడే బాధ్యతలు అప్పగించారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో పెద్ద చెట్టును మదర్ ట్రీ గా ఎంపిక చేశారు. కొత్తగా మరికొన్ని మొక్కలు ఆవరణలో నాటారు. భూమిని కాపాడటములో వ్యక్తిగతంగా అందరం కృషి చేస్తామని ప్రకృతి సమతుల్యతకు పాటుపడ్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమ కారుడు జ్ఞానేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, కార్యక్రమ సమన్వయకర్త వార్ల మల్లేశం, ఉపాధ్యాయులు పుల్లప్ప, శ్రీదేవి, సుధారాణి, ప్రశాంత్ గౌడ్, మోహన మురళి తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ముస్తపేట గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ హాజరై దరఖాస్తులను పరిశీలించారు. ప్రతి ఒక్కరు ప్రగతి పథం కార్యక్రమమైన ఆరు ప్రజా సంక్షేమ పథకాలను వినియోగించుకునేలా అన్ని ఖాళీలు పూర్తి చేయాలన్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినవి అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు శనివారం మండల పరిధిలోని అవుసలోని పల్లి పెద్ద జట్రం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరించే కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు మండల ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు విఘ్నేశ్వర్ రెడ్డి కొక్కు శంకర్ మోహన్ రెడ్డి రవికుమార్ లింగం జలాల్ మోహన్ రెడ్డి మల్లేపల్లి అశోక్ వివిధ గ్రామ గ్రామస్తులు దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు

ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కి మూర్తి జిల్లా ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకుని నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వనపర్తి జిల్లా పరిధి లోని డ్రంక్ అండ్ డ్రైవ్ల ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని పెట్రోలింగ్ నిర్వహించడం జరుగు తుందన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆమె తెలిపారు

షార్ట్ సర్క్యూట్ తో మణిదీపిక లేడీస్ కార్నర్ దగ్ధం

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో పాత ఎల్ఐసి భవనం ప్రక్కన మన దీపిక లేడీస్ కార్నర్ శుక్రవారం నాడు అర్ధరాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఆ షాపులో ఉన్నటువంటి మొత్తం దగ్ధమయ్యాయి సుమారు 10 లక్షల విలువ చేసే సామానులు బట్టలు బియ్యం కాలిపోయాయని షాపు యజమాని స్వప్న వివరించింది ఈ షార్ట్ సర్క్యూట్ ద్వారా మా జీవితాలలో చీకటిలో నిండాయని ఏ ఆధారం లేని నాకు జీవితం ఎలా గడుస్తుందని ఆమె రోదిస్తుంది తోడుకు కనీసం భర్త కూడా లేకపోవడంతో ఆమెరోదన ఆ ప్రాంత ప్రజలను సందిగ్ధంలో పడేసింది ఆమెకు 16 సంవత్సరాల మణిదీపిక పదవ తరగతి చదువుతుందని ఆరు సంవత్సరాల హర్ష అనే బాలుడు ఉన్నాడని వారి యొక్క చదువులు ఏ విధంగా చదివించాలని ఆమె విలపిస్తుంది ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని ఎవరైనా ఆర్థికంగా సహాయం చేయాలనుకునేవారు 8978497237కు ఫోన్ పే గూగుల్ పే చేస్తే బాగుంటుందని ఆమె విలపించింది ఈ సంఘటన చూసి చెల్లించినటువంటి గౌడ సంఘం నుంచి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేవారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జనార్దన్ గౌడ్ కృపాదానం గౌడ్, వెంకటయ్య గౌడ్ ,నరేందర్ గౌడ్ ,రాజా గౌడ్ రామన్ గౌడ్ ,కృష్ణయ్య గౌడ్ ,ఉపేందర్ గౌడ్, కుమార్ గౌడ్, వార్డు కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.